# దేవుడు మన రక్షణ కవచము

**స్తుతి**— దేవుడు ఏమైయున్నాడో దానినిబట్టి, దేవుని యొక్క గుణగణాలనుబట్టి, ఆయన నామమునుబట్టి, ఆయన స్వభావమునుబట్టి ఆయనను స్తుతించుదాము
**దేవుని గుణ లక్షణములు: దేవుడు మన రక్షణ కవచము**
**నిర్వచనము:** రక్షణకు ఆధారమైనవాడు, భద్రపరచువాడు.
**లేఖన భాగములు:** 2 సమూయేలు 22:1-3, కీర్తనలు 84:11, సామెతలు 2:7-8

**పాపములు ఒప్పుకొనుట**— మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. I యోహాను 1:9

**కృతజ్ఞతలు చెల్లించుట**— దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. I థెస్సలొనీకయులు 5:18

**మధ్యవర్తిత్వము**— ఇతరుల తరుపున ప్రార్థించుటకు దేవుని వద్దకు వద్దాము.
**మన స్వంత పిల్లల కొరకు**— ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్థించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్థించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్థనావసరత కొరకు ప్రార్థించాలి.
**లేఖన భాగము:** ప్రభువా, నీవే ________ అతడు/ఆమెకు కేడెముగాను, అతిశయాస్పదముగాను, తల ఎత్తువాడవు గాను ఉందువుగాక. (కీర్తనలు 3:3)

- మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:
- రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:
- మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత:

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**— ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్థించండి.
**లేఖన భాగము:** ________ చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! (అపొస్తలులుల కార్యములు 26:18)

**పాఠశాల యొక్క అవసరతలు**
1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్థించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్థుల యొక్క క్షేమము కొరకు ప్రార్థించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్థనావసరతల కొరకు ప్రార్థించండి.

**ప్రార్థించే తల్లుల ప్రార్థనావసరతలు**
1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్థన చేత కప్పబడాలి మరియు ప్రార్థించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్థించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్థించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్థించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్థించండి.

**ప్రార్థనా సహవాసములో మనము ప్రార్థించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది!**

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్
momsinprayer.org